www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 28, జూలై 2024 పేజీలు: 04



## రైతులకు లాభసాటి సేద్యంపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

మెయిన్ 3వ పేజీలో..

# దివ్యాంగుల కోసం 'నయీ దిశ' హెల్ప్‌లైన్

- ప్రారంభించిన మంత్రి సీతక్క
- ఆటిజం, మేధో వైకల్యం గలవారికి ఉపయోగం
- వికలాంగుల మనసు గాయపరచకూడదు..



వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రత్యేక ప్రతినిధి)–జూలై 27:

ఆటిజం,మేధో వైకల్యం, ఎదుగుదల లోపం ఉన్న పిల్లల కుటుంబాల 'నయీ దిశ' హెల్ప్ లైన్ ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. నయీ దిశా హెల్ప్‌లైన్‌ను శనివారం సచివాలయంలో మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నయీ దిశా హెల్ప్ లైన్ ద్వారా దివ్యాంగుల పథకాలు, హక్కులు, ప్రయోజనాలను ఆన్లైన్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నయీ దిశా రిసోర్స్ సెంటర్‌తో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. నయీ దిశా హెల్ప్‌లైన్ ద్వారా థెరపిస్టులు, ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులు, పాఠశాలలు, ఆసుపత్రులు, వైద్యులు, ఇతర ఆటిజం పిల్లల తల్లిదండ్రులతో అనుసంధానం అయ్యే అవకాశం మిగతా 2లో..




02లో.. వివరాలు

## డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ప్రజానాట్యమండలి హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమం

# నిండుకుండలా శ్రీశైలం డ్యాం..

ఎగువ నుంచి పెరుగుతున్న వరద



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్, జులై 27:

గత నాలుగైదు రోజుల నుండి శ్రీశైలం డ్యామ్‌లోకి వరద నీరు వచ్చి చేరుతున్నారుతో డ్యామ్ నిండుకుండలా మారుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కు జూరాలకు వరద నీరు అధికంగా రావడంతో అక్కడి నుండి దిగువ నున్న శ్రీశైలం డ్యామ్‌కు నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నారు. శనివారం సాయంత్రం వరకు శ్రీశైలం డాం 885 మిగతా 2లో..

# నిండుకుండలా శ్రీశైలం డ్యాం..

(మొదటిపేజీ తరువాయి..)

అడుగులు ఉండగా ప్రస్తుతం 886.40 ఫీట్స్ స్టోరేజ్ టీఎంసీలు నీరు ఉందని అధికారులు అధికారికంగా తెలిపారు. ప్రస్తుతం 127. 59 50 టీఎంసీల నీరు శ్రీశైలం డ్యామ్ లో చేరడంతో నిండుకుండలా మారిందని అధికారికంగా తెలుపుతున్నారు. జూరాల నుండి 2 లక్షల 92 వేల 861 క్యూసెక్కుల నీరు రాగా, సుంకేసుల నుండి 99 వేల 736 క్యూసెక్కులు, హంద్రీ నుండి 0 కేసెక్కులు, పీహెచ్ నుండి 19,683 క్యూసెక్కుల నీరు రావడంతో మొత్తం 4 లక్షల 12,280 క్యూసెక్కుల నీరు దిగువ ప్రాంతానికి వచ్చి చేరుతుందని సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. సాయంత్రం 6గంటల సమయానికి డ్యాన్స్ సైట్ నుండి దిగువ భాగంకు 2లక్షల 97, 886 క్యూసెక్కుల నీరును పంపించడం జరుగుతుందన్నారు. శ్రీశైలం డ్యాం నిండుకుండల మారడం పట్ల శనివారం భక్తులు, ప్రజలు, పర్యాటకులు డ్యాం పరిసర ప్రాంతం అంత డ్యాం అందాలను తిలకిస్తున్నారు. పాతాళగంగ నుండి ఎడమ గట్టు సున్నిపెంట వరకు వాహనాల రద్దీ అధికంగా ఉండడం జరిగింది.



# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 27:** డ్రగ్స్ మత్తు పదార్ధ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని మేలుకొలుపుదాం ప్రజానాట్యమండలి హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నా తిరుమలగిరి ప్రభుత్వ బోయస్ హైస్కూల్ లో డ్రస్సు మత్తు పదార్థాల ప్రమాదాన్ని వివరించే ఫోటో ఎగ్జిబిషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజానాట్యమండలి నగర నాయకురాలు సునీత అధ్యక్షతన జరిగిన, కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా తిరుమలగిరి పిఎస్ ఎస్ఐ ప్రశాంత్, స్కూల్ హెచ్ఎం రమణ మూర్తి, డాక్టర్స్ రమాదేవి, అనిత స్కూల్ పిటి శ్రీనివాస రావు, కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసగా మారుతున్నారని, మారుతున్న పాశ్చాత్య సాంస్కృతికి అలవాటు పడుతూ చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రాహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజంలో ఉన్నంత స్థాయికి ఎదగాలని కోరారు. మన ఇంటి పక్కల రోడ్లమీద డ్రగ్స్ గంజాయి వాడుతున్నారని తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న యువత యువతకి మనందరికీ అవగాహన రావాలని, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందాని చెప్పారు. ఆగస్టు నెలలో కళారూపాలతోటి అవగాహన కార్యక్రమాలను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్, ప్రజానాట్యమండలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. మారన్న, ప్రజానాట్యమండలి నగర నాయకులు వసీముద్దీన్, రఘు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కోసం నయీ దిశా హెల్ప్‌లైన్





(మొదటిపేజీ తరువాయి..)

కలుగుతుందన్నారు. ఈ హెల్ప్ లైన్ ఆటిజం పిల్లలకు, పేరెంట్స్ కి ఒక వరమని చెప్పారు. రాజ్యాంగం దివ్యంగులకి, వారి కుటుంబాలకు కూడా హక్కులు కల్పిస్తుందన్నారు. ఆ హక్కుల పట్ల వారికి అవగాహన కల్పించడం అవసరమని అన్నారు. ఆటిజం చిన్నారుల టీచర్లకు కూడా ఆ హక్కుల పై అవగాహన వుండాలని వివరించారు. ఆటిజం సమస్య ను అధిగమించేందుకు నయీ దిశా హెల్ప్ లైన్ ఉపయోగపడుతుందన్నారు. ఆటిజం సమస్య కుటుంబ సమస్య కాదు, అది సమాజ, ప్రభుత్వ సమస్యగా అభివర్ణించారు. ఆటిజం సమస్యలకు పరిష్కారం చూపాలసిన బాధ్యత అందరిదన్నారు. ఆటిజం, ఎదుగుదల లోపం వుంటే ఎక్కడికి వెళ్ళలొ తెలియదని చెప్పారు. అటువంటి కుటుంబాలకు ఈ నయీ దిశా హెల్ప్ లైన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఆటిజం తో సఫర్ అయ్యే పేదలు వుంటారు..వాళ్ళని సపోర్టు చేయాలని కోరారు. దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక జాబ్ పోర్టల్ ను ప్రారంబించిందని తెలిపారు. వైకల్యం వుంటే ఆత్మ న్యూనతకి లోను కావోద్దనీ, వైకల్యం వున్న కుటుంబాలకి ధైర్యం కలిగించాలని చెప్పారు. ఆ దిశలో సమాజంలో మార్పు జరగాలి, ఆలోచన తీరులో మార్పు జరగాలని కోరారు. ఇతరులను మానసికంగా వేధించే వారే వికలాంగులనీ,ఇతరుల మనసులను గాయపరచడం నిజమైన వైకల్యమన్నారు. ఆటిజం చిన్నారుల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చి హక్కులను తెలుపుతుంది, పేరెంట్స్ కి మార్గం చూపు తుందన్నారు. ఈ హెల్ప్ లైన్ ను రూపొందించిన నయీ దిశా రిసోర్స్ సెంటర్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకటి కరుణ, వికలాంగుల వృద్ధుల సాధికార సంస్థ డైరెక్టర్ శైలజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# మహిళా చట్టాలపై వెల్లివిరిసిన న్యాయ చైతన్యం

- వేరు వేరు కార్యక్రమాల్లో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి.సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతి
- పర్యవేక్షించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 27:** జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన న్యాయచైతన్య సదస్సులలో జడ్జీలు పాల్గొని మహిళా చట్టాలపై చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబాబాద్ వారు జైల్లో ఖైదీలతో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 85మంది ఖైదీలు పాల్గొనడం జరిగింది. శనివారం జైల్లో ఖైదీలతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన మౌనిక జైల్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ జైల్ అదాలత్‌లో మూడు కేసులను సెట్ అప్ చేయడం జరిగింది. శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, పి.మౌనికచే మహబూబాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర గల ప్రభుత్వ బాలికల ఫార్మసీ కళాశాలలో విద్యార్థినిలకు మహిళా చట్టాలపై న్యాయ చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు పిఓసిఎస్ఓ చట్టం,బాల కార్మిక చట్టం, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా మొదలైన ఆకృత్యాల గురించి సవివరంగా విద్యార్థినిలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వర్రావు,కళాశాల ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి పాల్గొన్నారు. జిల్లా పరిషత్తు హైస్కూల్, తాళ్లపూసపల్లిలో జరిగిన మరొక న్యాయచైతన్య సదస్సులోఅదనపు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన తిరుపతి పాల్గొని మహిళా చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, మురళీధర్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నింటిని గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి అయిన శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పర్యవేక్షించారు.

# అబ్దుల్ కలాం చిత్రపటం గీసిన మూగ ఆర్టిస్ట్ ఆగామప్ప

**సిర్గాపూర్, జులై 27-ఫోకస్ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామానికి చెందిన మూగ కళాకారుడు ఆగామప్ప శనివారం నాడు భారత్ మాజీ రాష్ట్రపతి క్షిపణి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం వర్ధంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సిర్గాపూర్ మండలం కద్పల్ గ్రామానికి చెందిన మూగ చిత్ర కళాకారుడు గూడూరు ఆగమప్ప అబ్దుల్ కలాం పై ఉన్న అభిమానం తో ఆయన చిత్రపటాన్ని పెన్సిల్ ఆర్ట్స్ తో గీసి శనివారం నివాళులర్పించాడు. ఆగామప్ప మాటలు రాకున్నా చేతి రాతతో రాసి ఈవిదంగా తెలిపారు. భారతదేశాన్ని అభివృద్ధి దిశగా కృషిచేసిన ఈయన భారతరత్నతో పాటు అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్నారని పేర్కొన్నాడు.





## ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేర్చడం ఆర్టీసీ వల్లే సాధ్యం

### తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 27



ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం ఆర్టీసీ వల్లే సాధ్యమని, డ్రైవర్లు చేస్తున్న విధి నిర్వహణ చేస్తున్న కృషి మరువలేనిదని డిపో మేనేజర్ పద్మావతి అన్నారు. శనివారం ప్రమాదరహిత వారోత్సవాల్లో భాగంగా వారు పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు మెకానిక్ లను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం ప్రవేశి స్తున్న సందర్భంగా బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని బస్సులు కండిషన్ లో ఉండేలా మెకానిక్ లు తగు జాగ్రత్తలు తీసుకొని ఫెయిల్ కాకుండా ఉండేలా చూడాలన్నారు. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా కూడా ఎదురుగా వచ్చే వాహనాలు జాగ్రత్తగా ఉండాలని లేనందున డ్రైవర్లు పసిగట్టి అప్రమత్తతతో వ్యవహరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి స్వీయ నియంత్రణ పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు సూచించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ప్రమాదాల శాతం చాలా తక్కువ అని విశ్వసిస్తున్న ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో వారిని కాపాడడంలో డ్రైవర్ల పాత్ర కీలకమైన విషయం అనే విషయాన్ని డ్రైవర్లు మరువరాదన్నారు. గ్యారేజ్ లో ఉత్తమ మెకానిక్ కిషన్, ఉత్తమ శ్రామిక్ వీరబాబులను కూడ డి ఎం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్ ఏఎంఎఫ్ సమద్ గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి చనిపోయిన మృతదేహం లభ్యం

### తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 27



పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో గల వ్యవసాయ బావిలో పడి మరణించిన ఓ వ్యక్తి సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై కూచిపూడి జగదీష్ కథనం మేరకు వ్యవసాయ బావిలో పడి చనిపోయిన మృతదేహాన్ని గజ ఈతగాళ్ళు వర్ధన్నపేట ఫైర్ సిబ్బంది సహాయంతో బయటికి తీయించడంతో లభించిన మృతదేహం దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి పేర్ల వెంకటేష్ ది గా గుర్తించినట్లు, చనిపోయేందుకు గల కారణాలేమిటో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

# పీఎంహెచ్ఎస్ హాస్టల్, ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిటిడిఓ ఎమ్ ఫిరంగి







**- డి టి డి ఓ ను సన్మానించిన నాలుగో తరగతి ఉద్యోగస్తులు**

**- పూలకొండి ఆహ్వానం పలికిన కళాశాల వసతి గృహ సిబ్బంది**

**- హాస్టల్స్ మరియు పాఠశాల ఆవరణలు పరిశుభ్రతలను పాటించాలని సూచించారు**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జూలై 27

అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ పీఎంహెచ్ఎస్ కళాశాల వసతి గృహాలు, బాలుర వసతి గృహం, ఆశ్రమ పాఠశాలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఎం ఫిరంగి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డిటిడిఓ బాలుర హాస్టల్ అచ్చంపేట విద్యార్థులతో ఉదయము అల్పాహార సమయంలో సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వసతి గృహంలో విద్యార్థులను మెనూ పాటించి నాణ్యతమైన భోజనం అందించాలని అదేవిధంగా హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించడం జరిగినది. తదనంతరం ఆశ్రమ పాఠశాలలో ఉదయము ప్రార్థన సమయానికి వచ్చే విద్యార్థులతో ఆటో ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూచనలతో పాటు పరిసరాల పరిశుభ్రతపై మరియు తరగతి గదిలో కూడా శుభ్రంగా ఉండాలని సూచించడం జరిగింది మరియు సీజనల వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలని దానితోపాటు ఎవరికైనా ఆరోగ్య సమస్యలుంటే ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రధానోపాధ్యాయులకు వెంటనే తెలియజేయాలని విద్యార్థులకు సూచించడం జరిగినది. తదనంతరం ప్రధానోపాధ్యాయు మల్లేష్ ఆధ్వర్యంలో మరియు ఉపాధ్యాయుల తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠాలు బోధించాలని అదేవిధంగా అన్ని వేళలో పిల్లలకు అందుబాటులో ఉండాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా కళాశాల వసతి గృహాన్ని సందర్శించి కళాశాల వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని మరియు కళాశాల వసతిగృహము శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు మల్లేష్ హెచ్ డబ్ల్యూ రాజేందర్ ఏసీఎంఓ తిరుపతయ్యతో కలిసి పాఠశాల ఆవరణంలో పండ్ల చెట్టును నాటడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల వసతి గృహాన్ని సందర్శించిన డిటిడిఓ ఎమ్ ఫిరంగిని కళాశాల వసతి గృహ ఆఫీసర్ రాజేందర్ ఆధ్వర్యంలో డిటిడిఓ ను శాలువాతో సన్మానించి పూల మొక్కను బహుకరించడం జరిగినది. తదనంతరం ఆశ్రమ పాఠశాల, కళాశాల వసతి గృహ నాలుగో తరగతి ఉద్యోగస్తులు అందరూ కలిసి డిటిడిఓ పూల మొక్క బహుకరించడం జరిగినది. ఏ కార్యక్రమంలో ఏసిఎమ్ఓ డి తిరుపతయ్య పిడి సుధీర్ ఉపాధ్యాయులు పాండు నాయక్,మోతిలాల్ నాయక్,ముత్యాలు,పార్వతమ్మ,శోభ,రాములు,నాలుగవ తరగతి సిబ్బంది భారత్, రాంజీ,రాంలాల్ ,భాగ్య,గోపాల్, పద్మ,జయమ్మ,లక్ష్మి,నాగమ్మ, అనసూయ,తదితరులు పాల్గొన్నారు.

## పేస్ రికగ్గినేషన్ అటెండెన్స్ సిస్టం పై గిరిజన శాఖలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన డిటిడిఓ





అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జులై 27

నాగర్ కర్నూలు జిల్లా ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖలో రాష్ట్ర కమిషనర్ ఆఫీస్ ఆదేశాలతో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఎం ఫిరంగి ఆధ్వర్యంలో బల్మూరు మండలం చెంచుగూడెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో కాంప్లెక్స్ మీటింగ్ నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి వసతి గృహాలు, కళాశాల వసతి గృహాలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో పాటు, ఆశ్రమ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులతో పాటు డిప్యూటీఓ మరియు, ఏసిఎమ్ఓ మరియు ఆఫీస్ సిబ్బంది పేస్ రికగ్గినేషన్ అటెండెన్స్ సిస్టం పై అవగాహన కల్పిస్తూ ఈ సిస్టం ద్వారా విద్యార్థుల యొక్క హాజరును ఏ విధంగా వేయాలో మరియు దీని ద్వారానే హాజరును ప్రామాణికంగా తీసుకుంటామని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా వసతి గృహాల్లో ఉన్న ప్రతి విద్యార్థి మరియు సిబ్బంది ఆధార్ కార్డు అప్డేట్ తో పాటు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయవలసిందిగా తెలియజేస్తున్నాము, వసతి గృహాల్లో కళాశాల వసతి గృహాల్లో అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ అదేవిధంగా డైలీ వేజ్ వర్కర్స్ ప్రతి ఒక్కరిని వసతి గృహాలు మరియు ఆశ్రమ పాఠశాలల యొక్క ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించి వారి యొక్క డ్యూటీని ఆన్లైన్లో నమోదు చేయవలసిందిగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఏం రాములు, జయ రాజేందర్, నాగరాజు, కాశన్న, తిరుపతమ్మ, ప్రధాన ఉపాధ్యాయులు మల్లేష్, లింగస్వామి, చంద్రశేఖర్, మరియు ఏ సి ఎం ఓ తిరుపతయ్య పాల్గొన్నారు.



## కాప్రా డివిజన్లో జోనల్ కమిషనర్ సుడిగాలి పర్యటన

నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:

డివిజన్ లో జి హెచ్ ఎం సి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటిల్ మరియు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నాయని తెలుపుతూ వారి పరిష్కార కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి , ఏఈ అభిషేక్, ఈఈ హరిలాల్, టౌన్ ప్లానింగ్ ఏసిపి గిరి రాజు వివిధ విభాగాల అధికారులు %దీ=హా% నాయకులు బైరీ నవీన్ గౌడ్, నాయకులు బంక వెంకన్న పాల్గొన్నారు.

# గీతాంజలి, జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్లో విద్యార్థులకు బోనాల పండుగ, సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జులై 27**

ఈరోజు గీతాంజలి హై స్కూల్ మరియు జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్లో బోనాల ఉత్సవాలలో బాగంగా ముందస్తుగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాల మీద అవగాహన కల్పించడంకోసం తెలంగాణ యొక్క పండుగ అయినటువంటి బోనాలు పండుగను విద్యార్థుల సమక్షంలో జరిపి పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అలరాజు మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి





సాంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాలి అదేవిధంగా మన పండుగల పైన మన సంస్కృతి పైన వారికి అవగాహన కల్పించే కార్యక్రమంలో బాగంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రెడ్ కలర్స్ డే ని కూడా నిర్వహి ంచడం జరిగింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గీతాంజలి హై స్కూల్ ఇన్చార్జ్ సనా మెహ్రా, జి యన్ ఆర్ ఆదిత్య స్కూల్ ఇన్చార్జి గౌస్, రమేష్ , వినోద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది



# అబ్దుల్ కలాం వర్ధంతి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జులై 27:**

అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ గార్లపాటి శ్రీనివాసులు సమక్షంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పట్టణంలోని రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహాత్ముడైన అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తదానంతరం కేక్ కట్ చేసి ఆయనను స్మరించుకుంటూ వర్ధంతి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పేదరికంలో జన్మించిన అబ్దుల్ కలాం చదువులో ఉన్నత శిఖరాలు అవరోహించి భారతదేశానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా అహర్నిశలు కష్టపడుతూ ముందుకు వెళ్లిన ఆయనను ప్రతి ఒక్కరూ చదువులో ఆయన స్ఫూర్తి తీసుకోవాలని ఈ సందర్భంగా పలువురు అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం లాగా శాస్త్రవేత్తలు కలెక్టర్ పెద్ద పెద్ద చదువులు చదివి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఖాజా మియా, శ్రీనివాస చారి, ఖలీల్, అశోక్, శ్రీనులతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్త కల్పన

**ఆకలి అన్నవారికి ఆకలి తీర్చినప్పుడే ఈ జన్మకు అర్థం**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 27:**

గాంధీ ఆసుపత్రి ఎదుట జర్నలిస్టు కొత్త కల్పన వారి నాన్నగారి వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్టు కొత్త కల్పన కుటుంబ సభ్యులు కలిసి నిర్వహించారు. ఎంతో మంది నిరు పేదలు నిత్యం గాంధీ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం వస్తుంటారు. నిరుపేదలైన వారికి తనవంతుగా ఒక రోజైన అన్నం పెట్టి వారి ఆకలి తీర్చాలనే ఆలోచనతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించమని కుటుంబ సభ్యులు తెలిపారు. అన్ని దానల్లో కెల్ల అన్నదానం గొప్పదాని, ఆకలి ఉన్న వారికి అన్నం పెట్టడంలో ఉన్న తృప్తి మరి ఏ దాంట్లో లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కొత్త కల్పన కుటుంబ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ మున్నూరు చందు, బెజ్జాడి కిరణ్ పాల్గొన్నారు.

# శాఖ ర్యాలీని విజయవంతం చేయండి



## బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 27**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో హైదరాబాద్ గార్డెన్ ఫంక్షనల్ లో 28న జరగబోవు శాఖాహార ర్యాలీ సభను ఉద్దేశించి నిర్వహించిన సభలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే మెగా శాకాహార ర్యాలీలో భాగంగా మొట్టమొదటి మెగా శాకాహార ర్యాలీ ఉమ్మడి మెదక్ జిల్లా పిరమిడ్ ధ్యానుల ఆధ్వర్యంలో రేపు అనగా ఆదివారం తేదీ 28వ రోజున ఉదయం 9:30 కు కొత్త బస్టాండ్ పక్కన రాజీవ్ మున్సిపల్ పార్క్ నుండి 5000ల మందితో మెగా శాఖాహార ర్యాలీ నిర్వహించబడుతుందని తెలియజేశారు .ఈయొక్క శాఖాహార ర్యాలీకి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారు, తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి గారు, మరియు మహేశ్వరం పిరమిడ్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ మెంబర్ దామోదర్ రెడ్డి పాల్గొంటున్నారు. కావున ఈ యొక్క మెగా శాఖాహార ర్యాలీ కార్యక్రమానికి శాఖాహారులు, ధ్యాన ప్రచారకులు, పిరమిడ్ ధ్యానులు మరియ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సకాలంలో హాజరై మెగా శాఖాహార ర్యాలీని విజయవంతం చేయాలని పేరుపేరునా కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో మెదక్ పిరమిడ్ పార్టీ కాంటెస్టెడ్ ఎంపీ సాయి గౌడ్, బోధన్ సాయిలు మాస్టర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి సంఘప్ప గౌడ్, పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం ఇంచార్జ్ కరాటే మాస్టర్ అశోక్, సంగారెడ్డి జిల్లా ఆర్గనైజర్ దత్తు మాస్టర్, నారాయణఖేడ్ ధ్యాన కేంద్ర ఇంచార్జ్ విఠలాచారి, పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ సుజాత గంగారెడ్డి, మరియు అధిక సంఖ్యలో పిరమిడ్ ధ్యానులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్ కిడ్స్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) – జూలై 27 :**




తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల పండుగను మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల ఆర్.ఎస్ ద స్కూల్ పాఠశాలలో కరస్పాండెంట్ సంతి సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పండుగల్లో బోనాల పండుగ ఒకటని అన్నారు. విద్యార్థులు బోనాలు చేసుకొని వివిధ వేషాదరణ లో బోనాల పండుగ వాతావరణాన్ని కల్పించే విధంగా పాఠశాలలో విద్యార్థులు బోనాల, డాన్సులు, ఆట, పాటల తో ఘనంగా నిర్వహించారన్నారు. పాఠశాలలో ఉన్నత విద్యతోపాటు విద్యార్థులకు కల్చరల్ యాక్టివిటీస్ తో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను మా పాఠశాల అందిస్తుందని వారు అన్నారు. విద్యార్థుల తల్లి దండ్రుల కు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సరిత, దేవి, రోజా, అనిత, నాగేశ్వరి, శకుంతల, ఫర్వీన, సమీనా, అనుపల్లవి, అవినాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మందుల వెంకన్న కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించిన సేవా ట్రస్ట్

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 27**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన మందుల వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురై చనిపోయారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ మృతుని నివాసానికి వెళ్లి శనివారం వారి కుటుంబ సభ్యులకు ట్రస్టు ద్వారా 3000 రూపాయల విలువగల 50 కేజీల సన్నబియ్యాన్ని అందించి తన సహృదయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 వ



సంవత్సరంలో వెంకటాపురం సేవా ట్రస్టు స్థాపించానని, స్థాపించిన నాటి నుండి 2024 సంవత్సరం వరకు విజయవంతంగా ఆరు సంవత్సరాలకు పైగా గ్రామంలోని దాతల సహకారంతో ట్రస్టు ద్వారా గ్రామంలోని చాలా మంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, గ్రామంలో పండుగ వాతావరణం తీసుకురావడానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, దాతలు సహకారంతో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించి ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తున్నానని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలగాని శ్రీనివాస్ గౌడ్, గుండాల ఇంద్ర వెంకన్న, గుండాల రంజిత్, ధర్మారపు విజయ్, వెంకన్న, గుండాల ఐలయ్య, గుండాల రాములు, కౌసల్య వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు